వైపై సమస్యను పరిష్కరించాలి

- వీసీ ఆఫీస్‌ను ముట్టడించిన ఏబీవీపీ నాయకులు

డిచ్‌పల్లి, డిసెంబర్ 9: టీయూలో వైపై సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో వీసీ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ కార్యదర్శి అమృత్‌చారి మాట్లాడుతూ.. వారం రోజులుగా వర్సిటీలో వైపై సౌకర్యం సక్రమంగా లేని కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసులు వినడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థులకు కూడా ఇబ్బందులు తప్పడంలేదన్నారు.స్పందించిన వీసీ మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ సంయుక్త కార్యదర్శి సమీర్, ఎస్ఎఫ్‌డీ కో-కన్వీనర్ మోహన్, నవీన్, అక్షయ్, శ్రీను, అజయ్, అశోక్, సుమిత్, మధు, రోహన్, అజయ్ పాల్గొన్నారు.

18న రైతు ధర్నాను విజయవంతం చేయాలి

ఖలీల్‌వాడి, డిసెంబర్ 9 : ధరణి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య కోరారు. సోమవారం ఆయన జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18న ధర్నాచౌక్ వద్ద రైతు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో దేశెట్టి సాయిరెడ్డి, సాయిలు, ఎర్రన్న, బాబూరావు, బుచ్చన్న, గంగారాం, గంగాధర్ పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో 'పచ్చబొట్టు' ఆవిష్కరణ

కవితా సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 9 : జిల్లాకు చెందిన కవులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఘనపురం దేవేందర్, జి.నర్సింహాస్వామి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, నరాల సుధాకర్ కలిసి రూపొందించిన 'పచ్చబొట్టు' కవితా సంకలనాన్ని సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు, ప్రముఖ కవి డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి నిర్వహించిన తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్య సభల్లో పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేటి నిజం సంపాదకుడు బైస దేవీదాస్, శంకర్, కవిత, రమేశ్ పాల్గొన్నారు.

బాపూజీ వచనాలయం నూతన కార్యవర్గం

సుభాష్‌నగర్, డిసెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయం నూతన కార్యవర్గ ఎన్నికల్లో ఢిల్లీ ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి, ప్రముఖ న్యాయవాది శ్రీహరి ఆచార్య తెలిపారు. అధ్యక్షుడిగా జి.భక్తవత్సలం, ఉపాధ్యక్షులుగా భవంతి దేవదాసు, బోగ అశోక్, కార్యదర్శిగా మీసాల సుధాకర్‌రావు, సహాయ కార్యదర్శులుగా సాంబయ్య, పెంట దత్తాద్రి, కోశాధికారిగా గంగాధర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా లక్కంరెడ్డి, కోవూరి జగన్నాథం, అమంద్ విజయ్‌కృష్ణ, పుల్గం హన్మాండ్లు, అరెట్టి లక్ష్మీనారాయణ, కె.సంపత్‌కుమార్, గాంధారి మహిపాల్‌రెడ్డి, గోవింద్ ప్రసాద్ జవహర్, ఎం. ప్రతాపరుద్ర, జి.మోహన్‌రావు, పాటి అనిల్‌కుమార్, మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం ఎన్నికైనట్లు వివరించారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ఇందల్వాయి, డిసెంబర్ 9 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవో లక్ష్మారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. నాలుగేండ్లుగా అలవెన్స్‌లు ఇవ్వడంలేదని, స్పోర్ట్స్ కోటా కింద విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, అనిల్, లావణ్య, శ్వేత, భరత్‌తో కార్యదర్శులు ఉన్నారు.

టీయూ ఇంటర్ కాలేజీ అథ్లెటిక్స్ వాలీబాల్ పోటీలు

డిచ్‌పల్లి, డిసెంబర్ 9: టీయూ పరిధిలోని ఇంటర్ కాలేజీ అథ్లెటిక్స్ మెన్ అండ్ ఉమెన్ చాంపియన్‌షిప్ పోటీలు నేడు నిర్వహించనున్నట్లు వర్సిటీ డైరెక్టర్ బాల కిషన్, సెక్రటరీ బీఆర్ నేత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న వాలీబాల్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనడానికి వర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులను తీసుకురావాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు.

'ప్రజావాణి'కి 95 ఫిర్యాదులు

వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

కంఠేశ్వర్, డిసెంబర్ 9 : జిల్లాకేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 వినతులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో పాటు డీఆర్డీవో సాయాగౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముక్కిన రేషన్ బియ్యం సరఫరా

- ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

రేషన్‌షాప్ వద్ద బారులు తీరిన లబ్ధిదారులు

రుద్రూర్, డిసెంబర్ 9: పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంలో నాణ్యత లోపించడంతో లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని అంబం(ఆర్) గ్రామంలోని రేషన్ దుకాణంలో ముక్కిన బియ్యం, సన్నని తెల్లని పురుగులు, రెక్కల పురుగులు ఉన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. రేషన్ బియ్యంలో నాణ్యత లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యతలేని బియ్యాన్ని వెంటనే తిరిగి పంపించి, నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు..

టీయూలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన

డిచ్‌పల్లి, డిసెంబర్ 9 : టీయూలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు టీయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ ..కొన్నేండ్లుగా జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారే తప్ప, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం లేదన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే నాలుగు జిల్లాల విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీయూ పీడీఎస్‌యూ నాయకులు అక్షయ్, నిఖిల్, బిందు, రాకేశ్, రాజేందర్, రవీందర్, భీమేశ్, కార్తీక్, శ్రీజ పాల్గొన్నారు.

ధర్పల్లిలో నివాసపు గుడిసె దగ్ధం

ధర్పల్లి, డిసెంబర్ 9 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వద్ద ఉన్న గోసంగి కాలనీలో సంపంగి సాయవ్వకు చెందిన నివాసపు గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఆర్ఐ రాజేశ్వర్ ఘటనా స్థలానికి వెళ్లి సోమవారం పరిశీలించారు. బాధితులకు సాయం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధితురాలు సాయవ్వను బీఆర్ఎస్ నాయకుడు పీసు రాజ్‌పాల్‌రెడ్డి పరామర్శించారు. నిత్యావసర సరుకులతో పాటు రూ.1500 నగదును అందజేశారు.బీఆర్ఎస్ నాయకుడు నల్ల హన్మంత్‌రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు అన్నిరకాలుగా అండగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు.

13న ధర్నాకు కార్మికులు తరలిరావాలి

డిచ్‌పల్లి, డిసెంబర్ 9 : పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్‌లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో ఈనెల 13న నిర్వహించనున్న ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీయూసీఐ జిల్లా నాయకుడు మురళి కోరారు. సోమవారం ఆయన మండలంలోని గొల్లపల్లి, అమృతాపూర్, నడ్పల్లి, ధర్మారం పంచాయతీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బాకీ ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్మికులు రమేశ్, నవీన్, సాయిలు, సుశీల, నర్సయ్య, సాయి కిరణ్ పాల్గొన్నారు.

జిల్లా బేస్‌బాల్ పోటీల్లో మహిళా జట్టుకు తృతీయ స్థానం

బహుమతిని అందుకుంటున్న జట్టు సభ్యులు

డిచ్‌పల్లి, డిసెంబర్ 9: జగిత్యాలలో ఈ నెల 6 నుంచి 8 వరకు నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్‌బాల్ టోర్నమెంట్‌లో నిజామాబాద్ మహిళల జట్టు తృతీయ స్థానం లో నిలిచిందని జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోప్పరి వినోద్ తెలిపారు. విజేత జట్టుకు తెలంగాణ బేస్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్వేత, కోశాధికారి డాక్టర్ కృష్ణ ట్రోఫీని అందజేశారు.జిల్లా జట్టును క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు అభినందించారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు పడకల్ విద్యార్థిని

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 9 : జాతీయస్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు మండలంలోని పడకల్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని చందన ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుంచి 14 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో నిర్వహించనున్న జాతీయస్థాయివాలీబాల్ పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. చందనను పాఠశాల హెచ్ఎం సురేందర్‌రెడ్డి, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నాటక సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా సాయన్న

సుభాష్‌నగర్, డిసెంబర్ 9: తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య నిజామాబాద్ జిల్లాశాఖ అధ్యక్షుడిగా వై.సాయన్నను ఎన్నుకున్నట్లు సమాఖ్య గౌరవ అధ్యక్షుడు శ్రీపాద కుమారశర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా రాములు, కార్యదర్శిగా స్నేహమయి ప్రకాశ్, సహాయ కార్యదర్శులుగా హరీశ్‌కుమార్, శ్రీనివాస రెడ్డి, జగదీశ్వర్‌గుప్తా,, వేముల శేఖర్, రఘు, సంజీవ్, పోశెట్టి, సలహాదారులుగా డా. రామ్మోహన్‌రావు, కళాధర్‌ను ఎన్నుకున్నట్లు వివరించారు. త్వరలో జిల్లా కేంద్రంలో నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

సంక్షిప్తంగా..

- **సైన్స్ ఫెయిర్‌లో మోస్రా విద్యార్థుల ప్రతిభ:** మోస్రా (చందూర్), డిసెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో మోస్రా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన డి. అరుణ, సుయయ్య పర్వీన్ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచారు. డీఈవో చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్న వారిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు సోమవారం అభినందించారు.
- **రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విజయ్ విద్యార్థులు:** ఖలీల్‌వాడి, డిసెంబర్ 9 : రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు నగరంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు టి.విజితేంద్రియ, వి.శ్రీకర్, పి.రోహన్‌రెడ్డి రూపొందించిన ప్రదర్శనలు ఎంపికైనట్లు పాఠశాల వ్యవస్థాపకురాలు అమృతలత తెలిపారు. ఈ నెల 5 నుంచి 7 వరకు నగరంలో నిర్వహించిన జిల్లాస్థాయి 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో వీరు అద్భుత ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ ప్రభాదేవి సోమవారం అభినందించారు.
- **10, 11వ తేదీల్లో సీఎం కప్:** ఇందల్వాయి, డిసెంబర్ 9 : ఇందల్వాయి జడ్పీహెచ్ఎస్‌లో ఈ నెల 10, 11వ తేదీల్లో సీఎం కప్ నిర్వహించనున్నట్లు హెచ్ఎం లక్ష్మీనాథం తెలిపారు. సోమవారం ఆయన పాఠశాల క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఆసక్తి ఉన్న సీనియర్ క్రీడాకారులు గ్రామ కార్యదర్శి భరత్, పీడీ భూపతి రాజేశ్వర్ (9000374263)ను సంప్రదించాలని సూచించారు.
- **దీన్‌దయాళ్ జాతీయ ఉపకార వేతనానికి సత్యశోధక్ విద్యార్థి ఎంపిక:** సిరికొండ, డిసెంబర్ 9 : దీన్‌దయాళ్ స్పార్ష్ యోజన ద్వారా ఉపకార వేతనాల కోసం భారత తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పిలాటలీ ప్రిలిమినరీ, ప్రాజెక్టు లెవల్-2లో ప్రతిభ కనబర్చిన సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి పి.సిద్ధార్థ్ జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు.
- **తిర్మన్‌పల్లి గ్రామవాసి అదృశ్యం:** ఇందల్వాయి, డిసెంబర్ 9 : తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన అంజద్ ఖాన్(37) అదృశ్యమైనట్లు తండ్రి గులాం ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గాలిస్తున్నట్లు ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు.మూడు నెలల నుంచి అంజద్ ఖాన్ ఆచూకీ దొరకడం లేదని పేర్కొన్నారు. అంజద్ ఖాన్‌కు భార్య, ఇద్దరు పిలలు ఉన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.
- **దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభం:** సారంగాపూర్, డిసెంబర్ 9 : మండలంలోని మల్లారం డెంటల్ కాలేజీ సమీపంలో ఉన్న శ్రీ దత్త నిర్మల ఆశ్రమాలయంలో సోమవారం దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆశ్రమ ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సాంబయ్య శాస్త్రి, వేదపండితుడు శ్రీకాంత్‌శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య సోమవారం వివిధ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.
- **ట్రాలీ ఆటో ఢీ.. పలువురికి గాయాలు:** ఖలీల్‌వాడి, డిసెంబర్ 9: మోపాల్ మండలంలోని న్యాల్‌కల్ గ్రామానికి చెందిన కల్లుడిపో ఆటో ట్రాలీ, ప్యాసింజర్ ఆటోను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలుకగా.. స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ట్రాలీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం చోటు చేసుకున్నదని స్థానికులు తెలిపారు.
- **పోలీసుస్టేషన్ తనిఖీ :** కోటగిరి, డిసెంబర్ 9 : స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. రుద్రూర్ సీఐ ఆర్ కృష్ణారావు, ఎస్సై సందీప్ ఉన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని బాలుర పాఠశాల క్రీడా మైదానంలో కొనసాగుతున్న అండర్-17 సాఫ్ట్‌బాల్ టోర్నీ సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎస్సై గోవింద గిరి హాజరై బహుమతులను అందజేశారు.
– ఆర్మూర్‌టౌన్/కంఠేశ్వర్, డిసెంబర్9

బియ్యం పట్టివేత

ఎడపల్లి, డిసెంబర్ 9: నిజామాబాద్ నుంచి మహారాష్ట్రకు ఆదివారం అర్ధరాత్రి వ్యాన్‌లో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ఎడపల్లిలో పట్టుకున్నట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. డీసీఎంలో 74 బస్తాల బియ్యాన్ని షేక్ అబ్బాస్ తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

PUBLIC NOTICE

General Public are hereby informed that My client **M/s. Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Mohammed Nausheed** S/o. Mohammed Fasiuddin, Age 38 Yrs, Occ: Business, R/o. H.No. 9-17-151/5, Mujahid Nagar, Nizamabad (Borrower/Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. if any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be "waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF PROPERTY

The Open Plot No.(104) measuring (110.41) Square yards or (92.31) square meters, being part of the land comprised in survey Nos. 2312, 2313, 2314, 2315, 2316 and 2317 of Nizamabad shivar, mandal & District Nizamabad, in ward No.9, Block No.20 situated at MADINA COLONY, (SAMEERA BAGH, Phase-II), Nizamabad within the Municipal Corporation limits of Nizamabad, Registration Sub-District and Registration District Nizamabad.
As Bounded By: North: Plot No.(107) **South:** 20'-0"Wide Road, **East:** Plot No.(105) **West:** Plot No.(103)

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

తాగునీటి సమస్యలను తెలుసుకుంటున్న అధికారులు

రెంజల్, డిసెంబర్9: బోర్గాం గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ పేర్కొన్నారు. 'తాగునీటి కోసం ఆందోళన' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను ఎంపీడీవో తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా ఇంటింటికీ నీరందించనున్న కుళాయిలకు ఏర్పాటు చేసిన బిరడాలను కొందరు తొలగించారని ఎంపీడీవో అన్నారు. దీంతో చివరి ఇండ్లకు నీరు సరఫరా కావడం లేదని అన్నారు. బిరడాలను తొలగించి నీటిని వాడుకునే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కాలనీ వాసులకు ఎంపీడీవో సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రఫియొద్దీన్, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈఈ గబ్బర్‌సింగ్, స్థానికులు ఉన్నారు.

బిల్లులు చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

మోర్తాడ్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

మాక్లూర్ పోలీస్‌స్టేషన్ వద్ద మాజీ సర్పంచులు

మోర్తాడ్/భీమ్‌గల్/వేల్పూర్/బోధన్‌రూరల్/ రెంజల్/ మాక్లూర్/ ఆర్మూర్‌టౌన్/ఖలీల్‌వాడి (మోపాల్), డిసెంబర్ 9: తమ పదవీ కాలంలో అప్పులు తెచ్చి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చెల్లించని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని మాజీ సర్పంచులు పేర్కొన్నారు. బిల్లులు చెల్లించాలనే డిమాండ్‌తో మాజీ సర్పంచులు సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా పలు చోట్ల వారిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం విడుదల చేశారు. ప్రభుత్వ తీరుపై మాజీ సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయాలి

నందిపేట్/భీమ్‌గల్, డిసెంబర్ 9: ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయాలని పీవోడబ్ల్యూ, పీఐఎల్ నాయకులు కోరారు. నందిపేట్, భీమ్‌గల్ ప్రభుత్వ దవాఖానలను వారు సోమవారం సందర్శించారు. దవాఖానలకు వచ్చే రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పర్మినెంట్ డాక్టర్లు లేరని, ఖాళీగా ఉన్న హెడ్‌నర్సులు, నర్సుల పోస్టులు భర్తీ చేయడం లేదని గుర్తించారు. అన్ని రకాల రోగులకు ఒకే రకమైన సూదులు, మందులు ఇవ్వడంతో రోగులు సంతృప్తికరంగా లేరన్నారు. కార్యక్రమంలో నాయకులు గోదావరి, అనిస్, గంగాధర్, అనిత, పావని, సునంద, గంగుబాయి, శోభ, లలిత, అక్షయ్, మహిపాల్ పాల్గొన్నారు. భీమ్‌గల్, భీమ్‌గల్‌లో నాయకులు సత్తెమ్మ, నర్సక్క, రమ, లక్ష్మి, గౌరక్క, రాజేశ్వర్, అరవింద్, అంబికా, గంగాధర్ పాల్గొన్నారు.

పేదలకు సాయం అందించాలి

శక్కర్‌నగర్, డిసెంబర్ 9: ప్రతి ఒక్కరూ పేదలకు సాయం అందించే గుణం కలిగి ఉండాలని మెదక్ సీఎస్ఐ చర్చి ఇన్‌చార్జి బిషప్ ప్రొఫెసర్ కె.రూబెన్ మార్క్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లోని సీఎస్ఐ చర్చిలో ఆయన చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం చర్చిలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన దమ్మల్ల జ్యోతిరాజ్ ఆయన కుటుంబీకులను ఆయన అభినందించారు. పలు అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ సంబురాలను నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ వైస్ చైర్మన్ రెవరెండ్ విన్‌స్ట, హాస్టల్ బోర్డ్ కన్వీనర్ రెవరెండ్ భాస్కర్, రెవరెండ్ సామ్యూల్, సీఎస్ఐ ఫాదర్ రెవరెండ్ మున్కల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికిరావడం లేదని ఆత్మహత్య

నవీపేట, డిసెంబర్ 9: భార్య కాపురానికి రావడం లేదని జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై వినయ్ కథనం ప్రకారం.. సోమవారం మండలంలోని శివతండా గ్రామానికి చెందిన బాబు(30) కూలీ పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడు. ఈనెల 5న మద్యం మత్తులో భార్య మమతను కొట్టడంతో ఆమెకు గాయాలయ్యాయి. ఆమె సోదరుడు వచ్చి పుట్టింటికి తీసుకెళ్లాడు. మద్యం మత్తులో ఉన్న బాబు సోమవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిందితుడి అరెస్టు

బాల్కొండ, డిసెంబర్ 9: భార్యను హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని బీల్కోనికి చెందిన జంగా శివకళ, ఆమె భర్త రాజు గంగారాం 30 ఏండ్ల క్రితం వన్నెల్(బి)కి వలస వచ్చారు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. శనివారం రాత్రి గంగారాం తన భార్యను పదునైన ఆయుధంతో తలపై కొట్టి హత్యచేసి పారిపోయాడు. మృతురాలి తల్లి పిరాజీ రాధాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడిని సోమవారం పట్టుకున్ని రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై నరేశ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ఖలీల్‌వాడి/ ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 9: ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని మండిపడ్డారు. ఆర్మూర్ తహసీల్ కార్యాలయం ఎదుట సీపీఎంఎల్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆపార్టీ పట్టణ కార్యదర్శి ఎల్లయ్య మాట్లాడారు.

చెక్కుల పంపిణీ

ఎడపల్లి, డిసెంబర్9: మండల పరిషత్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల నాయకులు పులి శ్రీనివా